# శని ప్రభావము



ఈ సంవత్సరము శని ప్రభావం తగ్గించు కొనుటకు ఇంద్ర నీల మణి ధరించండి. లాపిజ్ గణేశుని పూజించండి. లాపిజ్ గణేశుని కార్లో ఉంచిన యాక్సిడెంట్స్ నుండి రక్షణ లభించును. లాపిజ్ ను పూజించినచో, చాలా శుభాలు కలుగును.

---

## శని యోగం – ఎలా ఉంటుందో చూడండి

---

1. శని చీకటికి యజమాని. జాతకంలో శని నీచ స్థానంలో ఉంటే, దొంగతనం దోపిడిలు, అనైతికత జీవితం, చీకట్లో చేయు సమస్త పనులూ

2. శని చాలా బలమైనది. జాతకుని జీవితాన్ని పూర్తిగ అంధకారం లోకి నేట్టివేయగలది.

3. జన్మ సమయంలో శని వక్ర గతిలో ఉండి, ద్వితీయ భావంలో – గోచారంలోకి వచ్చినపుడు అదే జాతకునికి, కోట్లాది ధనం ప్రసాదించును.

4. ఎవరి జన్మ కుండలిలో నైనా, శని చతుర్ధ భావంలో ఉంటే వారి జీవితంలో ఎటువంటి, భాగ్యం ఉండదు. భాగ్యోదయాన్ని ఆపివేయుడు.

5. దశమ భావంలో ఉన్న, భాగ్యోదయం నిలిపి వేయును.

6. శని 4 వ భావంలో ఉంటే బంధన యోగం ఇచ్చును.

శని – జాతకం లో శుభ స్థితిలో ఉంటే, వారిని ఆకాశానికి ఎత్తి వేయును.

---

అశుభ స్థితిలో, శని ఉంటే, హీన జీవితం గడుపునట్లు చేయును.

---

ప్రతి పనీ చాలా ఆలస్యంగా చేస్తున్నారా? పనిని ఆపివేయుట, పనిలో పూర్తిగ వేగం తగ్గించటం, ఇవన్నీ శని చేయించు పనులే.

---

1 గం.లో పూర్తి చేయవలసిన పనిని కొందరు 10 రోజులు తీసుకున్న, పూర్తిగ చేయ జాలక పోవుదురు.

---

అష్టమ భావం లో శని ఉంటే- దీర్ఘాయువు నిచ్చును.

శని – షష్ట లో – 3.7.11 లో ఉంటే జాతకులకు రోగాల నుంచి విముక్తి లభించదు.

---

శని, అష్టమలో దీర్ఘాయువు నిచ్చినా, దశమ, ద్వితీయ భావాలు చూస్తాడు కనుక నిరంతర రోగ కారణంగా జాతకునికి జీవితేచ్ఛ ఉండదు. ఎవరితో అభిప్రాయలు కలవవు. ఉద్యోగం చేసినా, మనస్పూర్తిగా చేయలేరు. కుటుంబంతో ఉండాలనే కోరిక ఉండదు.

---

శని, జన్మ కుండలి లో శుభ స్థానం రావటం వలన 'మహాత్ముల తో' పరిచయం ఆశీస్సులు పొందుతారు.

శని, బుధునితో కలయిక ఏర్పడితే – నరాల జబ్బు వస్తుంది.

శని గురువు తో కలయిక ఏర్పడితే – జ్ఞాని, తత్వ వేత్త, ఉత్తమ ఆత్మ పరిశోధకులు అవుతారు. శని-సూర్యుడు – ఒక రాశిలో ఉన్న, ఒకరిని ఒకరు చూసుకున్న- తప్పక, హద్రోగి అవుతారు. శని, అలోచించి, అర్థం చేసుకునే శక్తి ని క్షీణింప చేస్తాడు. దీని వలన, శత్రువులను, మిత్రులుగా| మిత్రులను శత్రువులుగా భావించటం జరుగును.

శని – చంద్రునితో, ఒక రాశి లో ఉంటే – ఒక పని, మొదటి సారే పూర్తి కాదు. ఒకసారి ఆగిపోయి, రెండవ సారి ప్రయత్నిస్తే పూర్తి అవుతుంది. శనికి కుజునితో, కలయిక ఏర్పడితే, జాతకుడు గొప్ప సాంకేతిక నిపుణుడు అవుతాడు.

లగ్నం లోని శని, అంశాల పై సంచరిస్తే, జాతకుని శరీరం జఢత్వమునకు లోనవుతుంది. ఇదే జడ యోగం అంటారు. ఏ పని చెయ్యలేక ఒక బండ బారిన స్థితిలో ఉంటుంది మనస్సు. దశమ

శని జాతకుని ఎంతో ఉన్నతమైన స్థానంలో, ఉంచి ఎంతో ఉన్నతోన్నత మైన స్థితులకు, తీసుకొని పోవును.

| రాశి | అదృష్ట రత్నం | అదృష్ట రంగు | శుభ రుద్రాక్ష |
|---|---|---|---|
| 1.మేష రాశి | ఎర్ర పగడం | ఎరుపు | ఏకముఖి |
| 2. వృషభ | వజ్రం | తెలుపు | షన్ముఖ |
| 3. మిధున | మరకతము | ఆకు పచ్చ | చతుర్ముఖి |
| 4. కర్కాటక | తెల్లని ముత్యం | క్రీం రంగు | ద్విముఖీ |
| 5. సింహ | మాణిక్యం | నారింజ | ఏకముఖి |
| 6. కన్య | మరకతం | ఆకుపచ్చ | చతుర్ముఖి |
| 7. తుల | మరకతం | తెలుపు | షణ్ముఖి |
| 8. వృశ్చిక | ఎర్ర పగడం | ఎరుపు | త్రిముఖి |
| 9. ధనుస్సు | కనక పుష్య రాగం | పసుపు | పంచముఖి |
| 10. మకర | నీలమణి | నలుపు | సప్త ముఖి |
| 11. కుంభ | నీలమణి | నలుపు | సప్త ముఖి |
| 12. మీనం | నీలం | నలుపు | సప్త ముఖి |

తరచూ నీలం దుస్తులు ధరించండి. మీ పై శని ప్రభావం తగ్గుతుంది.

## ఏలినాటి శని దశలో:

మొదటి 2 1/2సం. జాతకుని తల పై పడును. అనగా, అతని మెదడు పాడు చెయ్యటం వలన చెడు కర్మలు చేయువాడగును.

రెండవ 2 1/2 సం. లో – శని ప్రభావం ఛాతీ మీద పడి, శరీరం అనారోగ్యం పాలగును.

3 వ దశలో, శని ప్రభావం, కాళ్ళ మీద పడును. దెబ్బలు, గాయాలు, నడవలేక పోవటం, కాళ్ళు చచ్చుపడి పోవడం, స్ట్రోక్ రావటం, యాక్సిడెంట్లో కాలు పోవటం ఇవన్నీ జరుగుతాయి.

ఇక శని, జాతకుని నిజాయితీగా కాలంతో పోటీ పడుతుంటే, తన ఎలినాటి శని పూర్తి అయి వెళ్ళే ముందు, ఆ సమయంలో మహా

వైభవం, మహాదైశ్వర్యం ఇవన్నీ ప్రసాదించి, జాతకుని పూర్తిగ సంతృప్తి పరచి వెళ్ళును.

---

వేరే దేశంలో జాతకుడు ఉంటే, ఈ దేశంలో అతడి గృహం ఉండి, దానితో ఎక్కువ అటాచ్ మెంట్ జాతకుని కుంటే, తాను, మరణించే ముందుగా తనకు చెందిన, ఆ ఇంటికి తప్పక జాతకుడు విచ్చేయును. లేదా తప్పక స్వదేశమునకు వచ్చును. ఆ ఇల్లు రప్పిస్తుంది.

ఇలా కొన్ని పాయింట్స్ శని ప్రభావము గురించి చెప్పుకున్నాము. ఇవన్నీ ఫిక్స్ చేసేందుకే మనము ఈ హోమాలను చేస్తున్నాము.